www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -8 మంగళవారం 8 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

**ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం**

**కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్**

**పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి**

**టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ**




హైదరాబాద్,ఏప్రిల్ 0 7 ప్రజావినికిడి: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు.

## సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.



## సామాన్యులకు షాక్....

**భారీగా గ్యాస్ ధరల పెంపు!**

**వంట గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచిన కేంద్రం**

**ఈ మేరకు కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటన**

**ఉజ్వల పథక లబ్ధిదారులు, జనరల్ కేటగిరీ ఇద్దరికీ ఈ ధరలు వర్తింపు**



**న్యూఢిల్లీఏప్రిల్ 0 7 ప్రజావినికిడి,** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలిండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. మిగతాది 2లో...

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

**మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె**

**- టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు**




## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

**పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు**

**తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి**

**దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి**

**బిజెపి, బిఆర్ఎస్ రెడూ ఒక్కగూటి పక్షులే**

**కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు**



హైదరాబాద్ ఏప్రిల్ 0 7 ప్రజావినికిడి:కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. మిగతాది 2లో...

## యువతకు ఉద్యోగాలుఇవ్వండి




**: రాహుల్ గాంధీ**

**ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ**

**బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత**

**తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్**

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

**: టీజీ మంత్రి శ్రీధర్ బాబు**




## వైభవంగా పట్టాభిషేకం

హైదరాబాద్, ఏప్రిల్ 0 7 ప్రజావినికిడి:భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహొత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహొత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి



బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహొత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

## 'పానికన్' గా ఉండొద్దు

**: ట్రంప్ ఆసక్తికర ట్వీట్**

**ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు పెంచిన ట్రంప్**

**సొంత దేశంలోనే తీవ్రస్థాయిలో నిరసనలు**

**అమెరికన్లకు హితవు పలుకుతూ ట్వీట్**



# హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ-ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

# ‘పానికన్’ గా ఉండొద్దు

**: ట్రంప్ ఆసక్తికర ట్వీట్**

**ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు పెంచిన ట్రంప్**

**సొంత దేశంలోనే తీవ్రస్థాయిలో నిరసనలు**

**అమెరికన్లకు హితవు పలుకుతూ ట్వీట్**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 0 7 ప్రజావినికిడి: పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్ లు పెంచడం ద్వారా సంచలనం సృష్టించారు. అయితే, ప్రపంచ దేశాల మాట అటుంచితే, సొంత దేశంలోనే ట్రంప్ విధానాలపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గత కొన్ని రోజులుగా అమెరికా వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేపడుతున్నారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందించారు. “ఎప్పుడో దశాబ్ద కాలం కిందట చేయాల్సిన పని ఇది... ఆ పనిచేసేందుకు ఇప్పుడు మన ముందు అవకాశం నిలిచింది. ఇలాంటి సమయంలో బలహీనులుగా మారొద్దు. మూర?ంగా తయారు కాకండి... పానికన్ (బలహీనులు, మూరు?లు ఉండే కొత్త పార్టీ)గా ఉండకండి. బలంగా, ధైర్యంగా, ఓపికగా ఉండండి... ఫలితం ఎంత గొప్పగా ఉండబోతోందో చూడండి” అంటూ ట్రంప్ ట్వీట్ చేశారు. కాగా, ట్రంప్ చైనాపై అదనంగా మరో 50 శాతం టారిఫ్ విధించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే చైనాపై 34 శాతం టారిఫ్ విధించారు.

# సామాన్యులకు షాక్...

## భారీగా గ్యాస్ ధరల పెంపు!

(మొదటి పేజీ తరువాయి)

: పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

# యువతకు ఉద్యోగాలుఇవ్వండి

ఏప్రిల్ 0 7 ప్రజావినికిడి:



బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్‌ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా

# తెలంగాణను తీర్చిదిద్దుతాం

## : టీజీ మంత్రి శ్రీధర్ బాబు

ఏప్రిల్ 0 7 ప్రజావినికిడి:భవిష్యత్తు మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు ఈరోజు శ్రీధర్ బాబును సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి శ్రీధర్ బాబు వివరించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు తెలంగాణను హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. ఏఐ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలను నెలకొల్పుతున్నామని చెప్పారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీతో పాటు ఇతర రంగాల్లో 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... కరీంనగర్, వరంగల్ లాంటి నగరాలకు కూడా విస్తరిస్తున్నామని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్, టెక్నాలజీ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

## మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె - టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 0 7 ప్రజావినికిడి: ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఏసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన




హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్టనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు.

గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటీఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిండని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు. నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి..

చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో నేడు తీర్పు

**%2013నాటి కేసులో దోషులను తేల్చనున్న హైకోర్టు**

/హైదరాబాద్ఏప్రిల్ 0 7 ప్రజావినికిడి: దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారం హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలు ళ్లు చోటు చేసుకున్న విషయం విదితమే. 2013లో జరిగిన పేలుళ్లలో 18 మంది మృతి చెందారు, 130 మందికి గాయాలయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాం తులకు గురిచేసింది. 2016లో ఎన్ఐఎ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది.

అయితే కింది కోర్టు తీర్పుపై నిందితులు



హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. 21న ఫిబ్రవరి 2013లో దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లు సంభవించాయి. ఎన్ఐఎ రంగంలోకి దిగి విచారణ జరిపింది. విచారణలో 157 మంది సాక్ష్యాలను రికార్డు చేసింది. ఈ ఘటనలో ఇండి యన్ ముజాహిద్ ఉగ్రసంస్థ సహ వ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్ ప్రధాన నిందితుడిగా తేలింది. నిందుల్లో అసదుల్లా అక్తర్, వకాస్, తెహసీన్ అక్తర్, ఎజాజ్ షేక్, సయ్యద్ మక్బూల్‌ని నిందితులుగా గుర్తించారు. మూడేళ్లు ఈ కేసులు విచారించిన ఎన్ఐఏ స్పెషల్ కోర్టు విచారణ తర్వాత నిందితులకు మరణశిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన యాసిన్ భత్కల్‌ను 2013లో నేపాల్ సరిహద్దుల్లో పట్టుకున్నారు. ఢిల్లీ, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు సహా పలు కేసుల్లో దోషిగా తేలగా తిహార్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు.

# ఎస్టిపిపి లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ విజయవంతం

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**ప్రజావినికిడి,(మంచిర్యాల):ఏప్రిల్ 7,**
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో కరాటే శిక్షణా కేంద్రం 2021లో దారవత్ పంతుల విజన్‌తో,డైరెక్టర్, జీఎం (ఎస్టిపిపి) ఆమోదంతో స్థాపించబడింది. ఈ శిక్షణా కేంద్రం ద్వారా ఎస్సిసిఎల్,పవర్ మెక్, సిఆర్పిఎస్ ఉద్యోగుల పిల్లలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన కరాటే శిక్షణ పొందుతున్నారు. శారీరక దృఢతతో పాటు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతోంది. ఈ శిక్షణా కేంద్రం అభివృద్ధికి ప్రతిఫలంగా,2025 ఏప్రిల్ 6వ తేదీ, ఆదివారం నాడు, జైపూర్ ఎస్టిపిపి ఓపెన్ ఆడిటోరియంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టిపిపి పవర్ ప్లాంట్ సింగరేణి జనరల్ మేనేజర్ కొండారెడ్డి శ్రీనివాసులు హాజరై, టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బెల్ట్‌లు , సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌కి ఎంపికైన విద్యార్థిని జనని ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘనత ఎస్టిపిపి కరాటే శిక్షణా కేంద్రానికి గర్వకారణంగా నిలిచింది. కరాటే కోచ్ శివ మహేష్ మాట్లాడుతూ, "దారవత్ పంతుల ప్రోత్సాహం వల్లే ఈ కార్యక్రమం ఇవాళ ఈ స్థాయికి ఎదిగింది. జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక కావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి జి ఎం లు దారవత్ పంతుల,రాజేష్ , జెంట్సోరియో స్టైల్ చీఫ్ కోచ్ రాజనర్స్ , జూల శ్రీనివాస్,కోచ్ శివ మహేష్ పాల్గొన్నారు.

# కోతుల బాధ తీర్చాలని మహిళల నిరసన



ప్రజావినికిడి, (మంచిర్యాల):ఏప్రిల్ 7,జన్నారం మండలం లోనిపొనకల్ గ్రామపంచాయతీ వెనకాల గల కాలనీలో కోతులతో ఇబ్బంది పడుతున్నామని కోతుల బాధను తొలగించాలని పలువురు మహిళల నిరసన వ్యక్తం చేశారు. కోతులు ఇళ్లలో చొరబడి సామాగ్రి ఎత్తుకెళ్లడమే కాకుండాఎదురు వెళ్ళిన వారిని కొరికి గాయపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది,ఇప్పటికైన అటవీశాఖ అధికారులు దృష్టి సారించి కోతుల బెడత తగ్గించి ఇబ్బందులు తొలగించాలని కాలనీ మహిళ మూల రేణుక కోరారు.

## విద్యారంగంలో మనువాద భావాజాలానికి

# వ్యతిరేకంగా పోరాడుదాం

### పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ




ప్రజావినికిడి,(మంచిర్యాల):ఏప్రిల్ 7,మంచిర్యాల జిల్లా జైపూర్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఉస్మానియా క్రాంతి ధార కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53 వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్ మాట్లాడుతూఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదానికి,మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ,విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను లంపెన్ గుండాల దాడులను ఎదిరించాడని తెలిపారు.సమసమాజ స్థాపనకు ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు హత్య చేశారన్నారు. జార్జి రెడ్డి ఆశయాల సాధనకై పోరాడాలని,అమరత్వాన్ని స్మరించుకుంటూ,జరుగు వర్ధంతి సభలను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల,రమ్య,కావ్య, మహేశ్వరి, ప్రసన్న, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ హెల్త్ డే సందర్భంగా 'సంగం' కార్డు ఆవిష్కరించిన కేర్ హాస్పిటల్స్..

## సమాజానికి సేవే ధ్యేయంగా,అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగత వైద్యసేవల కోసం మరో ముందడుగు..




ప్రజావినికిడి,(హైదరాబాద్):వరల్డ్ హెల్త్ డే సందర్భంగా కేర్ హాస్పిటల్స్ సరికొత్త 'సంగం' అనే ప్రత్యేక మెంబర్‌షిప్ కార్డును ప్రారంభించింది. ఈ కార్డు ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కేర్ హాస్పిటల్స్ తన కట్టుబాటును మరింత బలోపేతం చేసింది. హైదరాబాద్‌లోని అన్ని కేర్ హాస్పిటల్స్‌లో ఈ కార్యక్రమాన్ని ఒకేసారి ప్రారంభించారు. బంజారా హిల్స్ ఆసుపత్రిలో క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వరుణ్ ఖన్నా ఈ కార్డును ప్రారంభించగా,ఇతర ఆసుపత్రులలో గ్రూప్ సిఎఫ్ఓ శ్రీ విశాల్ మహేశ్వరి గ్రూప్ సిఇఓ జస్‌దీప్ సింగ్ గ్రూప్ చీఫ్ సెల్స్ %డ% మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్ మెడికల్ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ నిఖిల్ మాథుర్ సిహెచ్‌ఆర్ఓ డాక్టర్ అమిత్ సింగ్ తెలంగాణ మాజీ డీసీపీ డాక్టర్ ఆర్.ఎస్.వి.బద్రినాథ్ వంటి ప్రముఖులతో పాటు ఆసుపత్రుల అధిపతులు, వైద్య బృందాలు కూడా ఈ ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొన్నారు.

'సంగం' కార్డ్ ద్వారా రోగులకు ప్రాధాన్యత కలిగిన సేవలు, అత్యవసర సేవలు, వైద్య చికిత్సలపై ప్రత్యేక డిస్కౌంట్లు లభించనున్నాయి. ఈ కార్డ్ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ,బంజారా హిల్స్, నాంపల్లి, ముషీరాబాద్ అలాగే మలక్‌పేట్ కేర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉంటుంది.

ఈ ప్రారంభ కార్యక్రమంలో క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ, "అందరికీ సులభంగా అందే, అవసరానికి అనుగుణంగా ఉండే వ్యక్తిగత ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికి హక్కుగా ఉండాలి అని నేను బలంగా నమ్ముతున్నాను. 'సంగం' ప్రారంభం ద్వారా కేర్ హాస్పిటల్స్ మంచి వైద్యం అందరికీ అందించే దిశగా ముందడుగు వేసింది. ఈ ప్రోగ్రామ్‌తో మేము మంచి వైద్య సేవలను అందరికీ చేరవేసే ప్రయత్నం చేస్తున్నాం. ఇది మా నాణ్యత,కొత్త ఆలోచనలు, అదేవిధంగా సమాజ ఆరోగ్యంపై ఉన్న కట్టుబాటును తెలిజేస్తుందని" చెప్పారు.

'సంఘం' సభ్యులకు 24/7 ప్రాధాన్యమిచ్చి ఔట్‌పేషెంట్ అలాగే ఇన్‌పేషెంట్ సేవలు అందించబడతాయి, తద్వారా ఆసుపత్రిలో సౌకర్యవంతమైన అనుభవాన్ని పొందవచ్చు. వారికి సహాయం అందించేందుకు ఒక ప్రత్యేక వ్యక్తి ఉంటాడు. అంతేకాకుండా, వైద్యులతో కన్సల్టేషన్లు మరియు ఆరోగ్య జ్ఞానం ఇవ్వడంలో సహాయపడే సెషన్లు ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో,సభ్యులు 5 కిలోమీటర్ల పరిధిలో ఉచిత యాంబులెన్స్ పికప్ పొందగలుగుతారు మరియు 040-6810 6541నంబర్‌కు కాల్ చేసి 24 గంటలు సహాయం పొందవచ్చు. అంతేకాక,వారికి ప్రత్యేక కమ్యూనిటీ ఆరోగ్య ప్రోగ్రామ్‌కి హాజరయ్యే అవకాశం ఉంటుంది,ఇందులో ఆరోగ్యంపై చర్చలు, సంక్షేమ సెషన్లు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి నెలవారీ ఆరోగ్య కార్యాచరణలు ఉంటాయి.

సీనియర్ డాక్టర్లు మరియు రోగుల సంబంధీకులు ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది కమ్యూనిటీ ఆధారిత ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ,పేషెంట్ సంక్షేమానికి కట్టుబడే కేర్ హాస్పిటల్స్ దృక్పథాన్ని బలపరిచింది. కేర్ హాస్పిటల్స్ రోగి-కేంద్రీకృత ఆరోగ్య పరిష్కారాలలో ముందంజలో ఉండి, ఆరోగ్య సంరక్షణ మరియు నివారణ వైద్యానికి సమగ్ర దృష్టిని ఇస్తుంది.

'సంగం' సభ్యత్వం గురించి మరింత సమాచారం కోసం మీకు దగ్గరలోని కేర్ హాస్పిటల్ లేదా www.carehospitals.com ను సందర్శించండి.

# జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పురస్కారాలు..






ప్రజావినికిడి,(హైదరాబాద్):
రవీంద్రభారతి హైదరాబాద్ లో సోమవారం రోజు జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర పుష్కర నదుల పురస్కారాలు - 2025 కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం మాజీ చైర్పర్సన్,కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళా పురస్కార గ్రహీతులకు జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేయడం జరిగింది.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ పార్టీ నాయకులతో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్‌సమీక్ష సమావేశం..





ప్రజావినికిడి,(షాద్ నగర్):ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ సంబంధించి షాద్ నగర్ నియోజవర్గం ఫరూఖ్ నగర్,కేశంపేట, కొత్తూర్,నందిగామ మండలాల షాద్ నగర్, కొత్తూర్ మున్సిపాలిటీల పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులతో సన్నాహాక సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

## కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు



హైదరాబాద్, ఏప్రిల్7(ఆర్ఎన్ఎ):
తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్ట్‌లు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

# పచ్చి గడ్డి దానం చేసిన

## షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సాయిబాబా కాలానికి చెందినమంగ శంకర్ఎస్ ఎస్ జి ముదిరాజ్ పవన్ గణేష్ ఏటిఎమ్. అజయ్.ఏఎస్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): సోమవారం రోజున గోమాతకు పచ్చి గడ్డి ఇచ్చినందున మీకు ప్రత్యేక ధన్యవాదాలు మంగ శంకర్ అన్నగారికిలి..జై గోమాత జైశ్రీరామ్రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలో గోవులకు సంరక్షణ కోసం ఈ సందర్భంగా మాజీ 6వ వార్డు కౌన్సిలర్ లత శ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఒక ట్రాక్టర్ పచ్చి గడ్డి, అందజేత అని చెప్పడం జరిగింది. అందజేసే ఔదార్యం చాటుకున్నారు. అదేవిధంగా గో రక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.నావంతుగా ఎల్లప్పుడూ గోమాతకు సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మే 7న ఆర్టీసీ సమ్మె బాట..

## ఆర్టీసీ జేఏసీ పిలుపు..



**ప్రజావినికిడి, (ముషిరాబాద్):** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీసు ఇచ్చినా యాజమాన్యం-ప్రభుత్వం లేబర్ కమిషనర్ నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో మే 6వ తేదీ అర్ధరాత్రి అనగా 7వ తేదీన సమ్మె సైరన్ మోగనున్నట్టు ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి పిలుపునిచ్చారు. చిక్కడ్ పల్లి లేబర్ కమిషనర్ కార్యాలయంలో హైదరాబాద్ సంయుక్త కార్మిక కమిషనర్ సునిత గోపాల్ దాస్తో జేఏసీ నాయకులు చర్చలు జరిపారు. ఎంతకీ సఫలం కాక పోవడంతో సైరన్ సైగ చేశారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ థామస్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చినా హామీ నేటి వరకు అమలు కాలేదని ధ్వజమెత్తారు.ట్రేడ్ యునియన్లను పునరద్దరిస్తామని ఎన్నికల మేనిఫేస్టోలో పెట్టి నేటి వరకు సమస్యను పరిష్కరించక పోవడం సిగ్గు చేటన్నారు. 2017 వేతన సవరణ జరిగినా నేటికీ ఏరియర్స్ రాకపోవటం విచారకరమన్నారు. 2021వేతన సవరణ కాల పరిమితి అయిపోయినందున వెంటనే వేతన సవరణ జరిపి కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాని కోరారు.ఎంటీడబ్ల్యు యాక్టును ఉల్లంఘిస్తూ 8 గంటల పని విధానాలను 12 నుండి16 గంటల వరకు చేయిస్తూ ఉద్యోగులను యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తుందని మండి పడ్డారు.ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసి ఆర్టీసీ డ్రైవర్లతోనే నడిపించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ లేబర్ సంయుక్త కార్మిక కమిషనర్ తో చర్చలు జరిపినా ఫలితం లేక పోవడంతో మే 7వ తేదీన ఆర్టీసీ సమ్మె సైరన్కు పిలుపునిచ్చామని ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి పిలుపునిచ్చారు.

# పెదోళ్ళ ఇంట "సన్నబియ్యంబువ్వ" అదిరింది..!

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



**ప్రజావినికిడి,(నందిగామ):** నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో పేదల ఇంట భోజనంచేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎంపీపీ శివశంకర్,నందిగామ మండల అధికారులు లబ్ధిదారులు కింది బావి,యాదయ్య, అరుణమ్మ ఇంట ప్రముఖుల భోజనం సన్న బియ్యం గురించి లబ్ధిదారులను వాకబు చేసిన ఎమ్మెల్యే శంకర్, అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్..

# తీరిన రేషన్ కష్టాలు...

## ఎమ్మెల్యే శంకరన్నకు ధన్యవాదములు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫరూక్ నగర్ ఎలికట్ట మండలం ఎలికట్ట గ్రామపంచాయతీ పరిధిలోని మహల్ ఎలికట్ట గ్రామంలో దాదాపుగా 150 రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరూ ప్రతినెల ఎలికట్టకు వచ్చి రేషన్ తీసుకెళ్లడం ఇబ్బందిగా మారిన తరుణంలో గత ప్రభుత్వాలకు ఎన్నోసార్లు మా రేషన్ మా గ్రామంలోనే ఇవ్వాలని విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. వారం క్రితం వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన షాద్ నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు శంకరన్నకి గ్రామంలోని మహిళలు, యువకులు,గ్రామ పెద్దలు రేషన్ ఇక్కడే ఇచ్చే ఏర్పాటు చేయవలసిందిగా కోరిన వెంటనే నూతనంగా రేషన్ షాప్ ఏర్పాటు చేసి గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యేకు మహల్ ఎలికట్ట గ్రామ ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

# కొత్తపేట డివిజన్ లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు..

## మల్కాజీగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..కార్పొరేటర్ పవన్ కుమార్..



**ప్రజావినికిడి,(కొత్తపేట):** సోమవారం రోజు కొత్తపేట డివిజన్ సప్తగిరి కాలనీ శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ వద్ద కొత్తపేట డివిజన్, చైతన్యపూరీ, గడ్డిఅన్నారం డివిజన్, మూడు డివిజన్ పరిధిలోని జరగబోయే అభివృద్ధి పనులకు గానూ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అదేవిధంగా మల్కాజీగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,ఎమ్మెల్సీ దయానంద్,స్థానిక కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కార్పొరేటర్లు రంగా నరసింహ గుప్తా,బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,పాల్గొనడం జరిగింది.అనంతరం కొత్తపేట డివిజన్ 8.96 కోట్లు,చైతన్యపురి 4.57 కోట్లు, గడ్డిఅన్నారం 3.91 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్,డిప్యూటీ కమిషనర్ సుజాత, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## కార్యక్రమంలో పాల్గొన్నమంత్రి దుద్దిల్ల శ్రీధర్..ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి అదేవిధంగా శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో కలిసి పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

# ఎల్కచర్ల వెంకట్ రెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

## అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):సోమవారం రోజు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో సుల్తాన్ పల్లి గ్రామస్థుడు ఎల్కచర్ల వెంకట్ రెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ టచెక్కు 60,000ఊ ని మాజీ సర్పంచ్ దండు ఇస్తారి ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎల్గనీ ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్,రాజు గౌడ్,మైలారం రాజు , సిద్ధిక్,శివ గౌడ్,దండు శివ,కావాలి ఈశ్వర్,అరుణ్ రెడ్డి పాల్గొన్నారు



# అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

## నేడు ఇందిరాపార్క్ వద్ద కవిత దీక్ష

హైదరాబాద్,**ఏప్రిల్ 0 7**ప్రజావినికిడి, అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు-చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు-ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ను రెండు సార్లు కలిసి వినతి



పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటు-పై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కెసిఆర్కు విశ్వాసమైన కుక్కను

## కడియం వ్యాఖ్యలపై మండిపడ్డ పల్లా

జనగామ అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్కు విశ్వాసమైన కుక్కలా ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అంతేకానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంట నక్కను మాత్రం కాదని మాజీమంత్రి కడియం శ్రీహరికి స్పష్టంచేశారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని అన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను అంటూ సె-టైర్ వేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన ప్రజలు, నాయకులను కాపాడుకునేందుకు కాపలా కుక్కలా పనిచేస్తానని తెలిపారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా ఉండి పోరాడతానని పేర్కొన్నారు.

-----

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



## బండారి రమేష్ రేమండ్ (శ్రీ రాజ రాజేశ్వరి టెక్స్ టైల్స్) షాపు ప్రారంభోత్సవ కార్యక్రమములో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి




ప్రజావినికిడి,(హైదరాబాద్): విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారి రమేష్ హైదరాబాద్ లో నూతనంగా ప్రారంభించిన రేమండ్ (శ్రీ రాజ రాజేశ్వరి టెక్స్ టైల్స్)షాపు ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని,శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్,నాగిళ్ళ కుమార్,రమణ రెడ్డి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో మండే మంటలు

### భారీగా నష్టపోయిన సూచీలు - సెన్సెక్స్ 3వేలు...నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం

ముంబ్లై,**ఏప్రిల్ 0 7**ప్రజావినికిడి,

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు



సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాక్‌లు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్ఠానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్స్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

## హస్తిన్ పురంలో ది రేమండ్ షాప్ ఎక్స్‌క్లూజివ్ షోరూం ప్రారంభోత్సవం..

### ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్.. హాజరు..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవ ప్రముఖ్ బండారి రమేష్ , హస్తిన పురం,బీఎన్ రెడ్డి నగర్,విశాల్ మార్ట్ పక్కల ది రేమండ్ షాప్ ఎక్స్‌క్లూజివ్ షోరూం ఓపెనింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా,షోరూం యొక్క ప్రత్యేకత, భవిష్యత్ లక్ష్యాలు అదేవిధంగా సమగ్రతపై గొప్ప అభిప్రాయాలు పంచుకున్నారు. రాజేందర్ షోరూం డిజైన్,వినూత్నత అదేవిధంగా ఆధునిక సౌకర్యాల పై అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం,వినూత్న ఆలోచనలతో నడపబడుతున్న వ్యాపార వాతావరణంలో, నూతన ప్రయోగాలు, కస్టమర్ ఫోకస్ అలాగే అధునాతన సేవల ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య,యువ నాయకులు ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్ధశ

### అల్లూరి జిల్లా లో గిరిజనాభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**పెదపాడులో గిరిజనులతో ముఖాముఖి**

**ఆరు నెలల్లో 12 అభివృద్ధి కార్యక్రమాల పూర్తికి హామీ**




డుంబ్రిగూడ్డ,**ఏప్రిల్ 0 7**ప్రజావినికిడి,
గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్పూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపోతే అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడనున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించారు. అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్టలో పర్యటించనున్నారు. అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. తర్వాత అక్కడి



నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై పవన్ కళ్యాణ్ ప్రధాన దృష్టిసారించనున్నారు.

## నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యులేట్ చేయలేదు : మన్నె క్రిశాంక్

హైదరాబాద్,¯,**ఏప్రిల్ 0 7**ప్రజావినికిడి, కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. జింకలు ఎందుకు రోడ్ల మీదకు వచ్చాయి.. ఇళ్లలోకి ఎందుకు వెళ్లాయి.. అవన్నీ వీడియోలు ఉన్నాయని క్రిశాంత్ తెలిపారు. అక్కడ జింకలు లేవు, నక్కలు ఉన్నాయని అంటున్నారని విమర్శించారు. కంచె గచ్చిబౌలి భూముల్లోకి ఎవరూ రావవద్దని ఆంక్షలు పెట్టారని.. ఇప్పుడు ఏఐతో వీడియోలు సృష్టించారని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసలు ఏఐ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. నిజంగానే అక్కడ జింకలు, నెమ్మళ్లు ఉన్నాయని జాతీయ స్థాయిలో నిరూపితమైందని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తనపై నాలుగు కేసులు పెట్టిందని విమర్శించారు. జింకలు చనిపోవడానికి కారణమెవరు? ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. వీటికి కారణం ఎవరైనా వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ జింకలు లేవని అందరితో వీడియోలు పెట్టిస్తున్నారని.. ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇచ్చి రీల్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు.

## ఆర్టీసీ కలెక్టర్‌కు సీఎం బంపర్ఆఫర్



హైదరాబాద్,,**ఏప్రిల్ 0 7**ప్రజావినికిడి,
ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు.

## మహేశ్వరం హత్య కేసును ఛేదించిన పోలీసులు

హైదరాబాద్,,**ఏప్రిల్ 0 7**ప్రజావినికిడి,
యాక్సిడెంట్ ముసుగులో జరిగిన హత్య రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కలకలం రేపుతోంది. భూతగాదాల వివాదంలో శంకరయ్య అనే వ్యక్తిని హత్య చేశారు సోదరులు. పథకం ప్రకారమే హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వరసకు అన్నదమ్ములు అయ్యే వ్యక్తుల మధ్య భూ తగాదా హత్యకు దారి తీసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆస్తి కోసం అన్నను హత్య చేసి యాక్సిడెంట్‌గా మలిచే ప్రయత్నం చేశారు, కానీ చివరకు దొరికిపోయారు. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టి చంపారు నిందితులు. 30 ఏళ్లుగా మృతుడు గూడెపు శంకరయ్య, గూడెపు నర్సింగ్‌రావుల మధ్య భూవివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో శంకరయ్యపై గతంలోనూ దాడులకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు కూడా నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితం కోర్టు శంకరయ్యకు అనుకూలంగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆయన సోదరుల్లో ఆగ్రహం కట్టతెంచుకుంది. శంకరయ్యను ఎలాగైన హత్య చేయాలని ప్లాన్ వేశారు. ఇందుకోసం ప్రశాంత్ అనే వ్యక్తితో డీల్ కుదుర్చుకున్నారు. ప్రశాంత్‌కు ఉన్న 12 లక్షల రూపాయల అప్పు తీర్చడంతో పాటు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అంగీకరించిన ప్రశాంత్.. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టాడు. దీంతో శంకరయ్య ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది శంకరయ్య భార్య కమల. ఈ క్రమంలో భిన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి.. చివరకు ఇది ప్రమాదం కాదు, హత్య అని తేల్చారు. ఈ కేసులో కొండని ప్రశాంత్, గూడెపు నర్సింగరావు, గూడెపు శ్రీనివాస్, కార్తీక్, కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. గూడెపు నర్సింగ్‌రావుకు తనకు సోదరుడి వరసయ్యే గూడెపు శంకరయ్యను కావాలనే హత్య చేయించినట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది.

# హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు



టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.

# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు



బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.




# బాలీవుడ్‌లో తెలుగమ్మాయి

ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో సౌత్ భామలు కూడా సత్తా చాటుతోన్న సంగతి తెలిసిదే. స్థానిక భామల నుంచి పోటీ ని ఎదుర్కొని హిందీ పరిశ్రమలో గొప్ప అవకాశాలు అందుకుంటున్నారు. హిందీ మార్కెట్ స్టార్ భామలకు ఏ మాత్రం తీసిపోకుండా రప్పాడిస్తున్నారు. సమంత, రష్మికా మందన్నా, కీర్తి సురేష్ ఇప్పటికే లాంచ్ అయి కొన్ని సినిమాలు కూడా చేసారు. ఇటీవలే తెలుగు అమ్మాయి శ్రీలీల కూడా ఓ ప్రాజెక్ట్ కి సైన్ చేసింది. తాజాగా ఇదే వరుసలో మరో హైదరాబాద్ బ్యూటీ బాలీవుడ్ కి వెళ్తోంది. 'మల్లేశం'తో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన అనన్య నాగళ్ల గురించి పరిచయం అవసరం లేదు. ఇప్పటికే తెలుగులో కొన్ని సినిమాలు చేసింది. నటిగా తనకంటూ ఓ ఐడెంటిటీని సంపాదించుకుంది. ట్యాలెంటెడ్ బ్యూటీగా ఇండస్ట్రీలో రాణిస్తోంది. ఇంకా అమ్మడి ట్యాలెంట్ కి తగ్గ సరైన ఛాన్సులు పడలేదు. పడితే తానేంటో ప్రూవ్ చేసేది. అయితే అంతకంటే ముందే బాలీవుడ్ అమ్మడిని పిలిచింది. ఏక్తా ఫిలింస్ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థలోనే అవకాశం అందుకుంది. అనన్య ప్రధాన పాత్రలో రాకేష్ జగ్గి తెరకెక్కిస్తోన్న చిత్రమిది. ఇప్పటికే షూటింగ్ మొదలైంది. ఇందులో అనన్య గిరిజన యువతి పాత్ర పోషిస్తుంది. అంటే డీగ్లామర్ గా తెరపై కనిపించాల్సి ఉంటుంది. గిరిజన యువతి అంటే రవిక ధరించరు. కేవలం సెమీసారీలో కనిపించాల్సి ఉంటుంది. గిరిజన యువతి ఆహార్యంలో ముస్తాబవ్వాల్సి ఉంటుంది. ఇంతవరకూ అనన్యకి పూర్తి స్థాయిలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు దక్కలేదు. స్టార్ హీరోల చిత్రాల్లో కనిపించినా ఇలా వచ్చి అలా వెళ్లిపోయే పాత్రలకే పరిమితమైంది. నటిగా సరైన కంటెంట్ ఉన్న చిత్రం పడలేదు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ వచ్చిన అవకాశం గొప్పదే. నటిగా తనని తాను ఆవిష్కరించుకోవడానికి అవకావం ఉంది. కాకపోతే పాత్ర విషయంలో కాస్త తెగించి నటించాల్సి ఉంటుంది.



# విజయ్, రష్మిక ఒమన్‌లో ఎంజాయ్



గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్థమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు.

# వైభవంగా రచయిత సత్యదేవ్ జంగా పుట్టినరోజు వేడుకలు..!!

**ప్రజావినికిడి,(సినిమా):**టాలెంటెడ్ రైటర్ సత్యదేవ్ జంగా నాని నటించిన శ్యామ్ సింగ రాయ్ సినిమాకు కథను అందించారు. ఏప్రిల్ 6న తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో దర్శకుడు మారుతి, నిర్మాత రాధ మోహన్, సినిమాటోగ్రఫర్ కె.కె.సెంథిల్ కుమార్, రచయితలు డార్లింగ్ స్వామి,లక్ష్మీ భూపాల, బివిఎస్ రవి,సంగీత దర్శకులు ఆర్.పి.పట్నాయక్, ఆర్ ఆర్ ధ్రువన్, సింగర్ శ్రీరామ చంద్ర, నటులు రచ్చ రవి, అశ్విన్ బాబు,సింగర్ కౌసల్య,దర్శకులు వీర శంకర్,రచయిత కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రచయిత సత్యదేవ్ జంగా నేను ఏ ఫిలిం బై అరవింద్ సినిమా కథ రచయితగా పరిచయం అయ్యారు, ఆ సినిమా తరువాత ఆదిత్య మ్యూజిక్ కంపెనీలో సీనియర్ మేనేజర్ గా 20 ఏళ్ళు వర్క్ చేశారు.టాప్ సింగర్స్ తో 200 ప్రవేట్ ఆల్బమ్స్ చేశారు. తరువాత నాని సాయి పల్లవి నటించిన శ్యామ్ సింగా రాయ్ సినిమాకు కథ అందించారు.ఈ సినిమా ద్వారా సత్యదేవ్ జంగా కు రచయితగా మంచి పేరు వచ్చింది.ప్రస్తుతం ఎమ్మెల్యే నేనే రాజు నేనే మంత్రి నిర్మాత భరత్ చౌదరి కరణ్ సి ప్రొడక్షన్స్ లో



ఆకెళ్ల వంశీ దర్శకత్వంలో ఒక థ్రిల్లర్ సినిమాకు కథ అందించబోతున్నారు. ఆయన అన్ని రకాల జానర్స్ లో కథలు రెడీ చెయ్యడం జరిగింది, ఈ ఏడాది మంచి సినిమాలతో రాబోతున్నారు.సూపర్ నేచురల్,మైథలాజికల్ థ్రిల్లర్స్, హర్రర్ జానర్స్ తో పాటు ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ జానర్స్ కథలు సిద్ధం చెయ్యడం జరిగింది, వాటి వివరాలు త్వరలో తెలియజేయనున్నారు

# రామ్ చరణ్ 'పెద్ది' గ్లింప్స్ సెన్సేషన్ రికార్డు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' మూవీ ఫస్ట్ షాట్ సోషల్ మీడియాలో దూసుకెళ్తోంది. యూట్యూబ్‌లో 31 మిలియన్లకు పైగా వ్యూస్‌తో ప్రస్తుతం నంబర్ వన్‌గా ఉంది. ఈ క్రమంలో ఈ గ్లింప్స్ సరికొత్త రికార్డు నెలకొల్పింది. విడుదలైన 24 గంటల్లో అత్యధిక వ్యూస్ (31.15 మిలియన్లు) రాబట్టిన తెలుగు గ్లింప్స్‌గా నిలిచింది. అంతకుముందు ఈ రికార్డు జూనియర్ ఎన్‌టీఆర్ దేవర (26.17 మిలియన్లు) పేరిట ఉండగా... పెద్ది 18 గంటల్లోనే చెరిపేసింది. అయితే, దేవరకు 7 లక్షలకుపైగా లైక్స్ వస్తే... పెద్దికి మాత్రం 4 లక్షలకు పైగా వచ్చాయి. 'పెద్ది' షాట్ ఔట్ ఆఫ్ ది పార్క్ అంటూ సామాజిక మాధ్యమాల్లో మెగా అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ గ్లింప్స్ ఆఖర్లో చెర్రీ షాట్ ఆడిన సీన్ అదిరిపోయిందంటున్నారు.ఇక బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ పుట్టినరోజున పెద్ది విడుదల కానుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613